క్లుప్తంగా

నేడు మండల సమావేశం

లక్కిరెడ్డిపల్లి : నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ఉషారాణి తెలిపారు. ఈ సమావేశం ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరుగుతుందన్నారు. సమావేశంలో ముఖ్యంగా తాగునీరు, విద్య, వైద్యం, పారిశుద్ధ్యం, ఉపాధి, రోడ్లు, ఇళ్ల తదితర విషయాలపై చర్చించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పకుండా సమావేశానికి హాజరుకావాలని కోరారు.

రేపటి నుంచి తిరునాల

ఒంటిమిట్ట : మండల పరిధిలోని కుడమలూరు గ్రామంలో శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు అంకాలమ్మ తిరునాల జరుగుతుందని కార్యనిర్వాహకులు మామిడి కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం అంకాలమ్మ బియ్యపు కొలత, శనివారం అంకాలమ్మ కథ, ఆదివారం తెల్లవారుజాము నుంచి బోనాలు, మధ్యాహ్నం బండలాగుడు పోటీలు నిర్వహించబడతాయన్నారు. ఈ బండలాగుడు పోటీలలో మొదటి బహుమతి మామిడి కృష్ణారెడ్డి రూ. 60 వేలు, ద్వితీయ బహుమతి దేవస్థానం కమిటీ రూ. 40 వేలు, తృతీయ బహుమతి దేవస్థాన కమిటీ రూ.30 వేలు, నాల్గవ బహుమతి గజ్జల నరసింహారెడ్డి ప్రదానం చేయనున్నారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

పెనగలూరు : ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీఓ విజయారావు తెలిపారు. ఈ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా మే 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే వారు కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు తదితర పత్రాలు సమర్పించాలని తెలిపారు.

25న డయల్ యువర్ డీఎం

రాజంపేట : ఈనెల 25న డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజరు ఎం.రమణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు.

సమన్వయంతో మండలాన్ని ప్రగతిబాట పట్టిదాం

పుల్లంపేట : మండలంలో హౌసింగ్, ఉపాధి హామీ పనులు, ఇతర అభివృద్ధి పనులపై డీఎల్‌డీఓ, ఎంపీడీఓ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎల్‌డీఓ నరసింహమూర్తి మాట్లాడుతూ కలెక్టర్ ఇచ్చిన టార్గెట్‌ను కచ్చితంగా పూర్తి చేయాలన్నారు. గృహ నిర్మాణాలకు ప్రభుత్వం అదనపు సాయంగా అందజేస్తున్న నగదును ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఉపాధి హామీని జిల్లాలో మొదటి స్థానంలో ఉంచారని, కూలీలకు తాగునీటిని అందించి వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీఓ వరప్రసాద్ తెలియజేశారు. సమన్వయంతో మండలాన్ని ప్రగతిబాట పట్టిదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీధర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ విజయ్ కుమార్, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్ సమరిటన్ పోస్టర్ల ఆవిష్కరణ

రాజంపేట : గుడ్ సమరిటన్ పోస్టర్లను ఏఎస్పీ రామ్‌నాథ్ హె గ్డే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు పోలీసు వారికి గాని, అంబులెన్స్‌కు గాని సమాచారం ఇస్తే వారికి రాష్ట్ర ప్రభుత్వం రవాణా శాఖ తరఫున రూ. 5000 నగదు బహుమతి లభిస్తుందన్నారు. గుడ్ సమరిటన్‌లను పోలీసు వారు వ్యక్తిగత వివరాలు ఇవ్వమని బలవంతం పెట్టరాదన్నారు. ఆసుపత్రి సిబ్బంది తగిన ఫారాలను నింపమని ఇబ్బంది పెట్టరాదన్నారు. గుడ్ సమరిటన్‌లు ఆ కేసులో సాక్ష్యం చెప్పడానికి ముందుకు వస్తే పోలీసు వారు సివిల్ డ్రస్‌లో వారి ఇంటి వద్దకే వెళ్లి విచారించాలన్నారు. రాజంపేట ఎంవీఎస్ వినోద్ కుమార్ మాట్లాడుతూ గుడ్ సమరిటన్ ఒక ప్రమాదంలో ఎక్కువ మందిని కాపాడితే వారిని జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖ సిఫారసు చేస్తుందన్నారు. వారికి రూ.1 లక్ష నగదు బహుమతి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందన్నారు. కార్యక్రమంలో రాజంపేట రూరల్ సీఐ బి.వి. రమణ, మన్నూరు సీఐ సుంకులయ్య, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మాధవరం-1లో నాకాబందీ

సిద్దవటం : మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలోని పార్వతీపురం, అలీనగర్, మహబూబ్‌నగర్, గ్రామాల్లో బుధవారం నాకాబందీ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా తారసపడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. చోరీల నియంత్రణలో భాగంగా కార్డన్ సెర్చ్ నిర్వహించి ప్రతి గృహాన్ని తనిఖీ చేసి ఆధార్, రేషన్, డోర్ నెంబర్‌లను గుర్తించడానికి ఒక ప్రణాళికను రూపొందిస్తున్నామన్నారు.

నివాళి

రామాపురం : మండల పరిధి హసనాపురం గ్రామం వడ్డెపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు చదిపిరాళ్ల కృష్ణారెడ్డి కుమారుడు విశ్వనాథరెడ్డి అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి బుధవారం మృతుడి స్వగృహానికి చేరుకొని విశ్వనాథరెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.

పది ఫలితాల్లో రాణించిన విద్యార్థులు

- వలు పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత
- విద్యార్థులను అభినందించిన ఉపాధ్యాయులు



రాజంపేట టౌన్: మండల టాపర్ ఫినిహాస్‌కు స్వీటు తినిపిస్తున్న హెచ్‌ఎం జయలక్ష్మి



లక్కిరెడ్డిపల్లి: విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓలు

రాజంపేట టౌన్ : టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని బోయినపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన జి.ఫినిహాస్ అనే విద్యార్థి 590 మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మండల టాపర్‌గా నిలవగా, అదే పాఠశాలకు చెందిన అమీన్‌బాషా 585 మార్కులు సాధించి మండల సెకెండర్ టాపర్‌గా నిలిచారు. ఇక మన్నూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన గీతిక, తాళ్లపాక జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన హసిన్ 580 మార్కులు సాధించి అత్యధిక మార్కులు సాధించిన వారిలో మూడవ స్థానంలో నిలిచారు. ఇదిలావుంటే మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 595 మంది టెన్త్ పబ్లిక్ పరీక్షలు రాయగా 369 మంది ఉత్తీర్ణులు కాగా 225 మంది ఫెయిల్ అయ్యారు. మండలంలో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో 62 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కాగా ఎస్టీ ఆశ్రమ పాఠశాల వంద శాతం ఫలితాలు సాధించింది. ఈ పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 14 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే మందపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల 37 శాతం ఫలితాలతో చివరి స్థానంలో నిలిచింది. మండల టాపర్‌గా నిలిచిన ఫినిహాస్‌కు బోయినపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం జయలక్ష్మీ స్వీటు తినిపించి అభినందించారు.

మండల టాపర్‌గా అతికారి పల్లవి

సిద్దవటం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన అతికారి పల్లవి 594 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం శ్రీరాములు, ఎంఈఓ పద్మజలు పల్లవిని ఘనంగా సన్మానించారు. సిద్దవటం జెడ్పీ హైస్కూల్లో 10వ తరగతి పరీక్షలు 74 మందికి గాను 48 మంది పాస్, 26 మంది ఫెయిల్ అయ్యారన్నారు. భాకరాపేట జెడ్పీ హైస్కూల్‌లో 31 మందికి గాను 22 మంది పాస్ కాగా 9మంది ఫైయిల్ ఆయ్యారు. పాఠశాలలో అత్యధిక మార్కులు 550 సాయితేజ సాధించారు. టక్కోలు జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ధనుష్ 544 మార్కులతో రాణించారు. పొన్నవోలు జెడ్పీ హైస్కూల్‌లో 6 మందికిగాను 6 మంది పాస్ అయ్యారు. బెటాలియన్ జెడ్పీ హైస్కూల్లో 63 మందికి గాను 39 మంది పాసయ్యారు. పాఠశాలలో అత్యధికా మార్కులు 567, మాధవరం-1 లోని జీవీఎస్ ఓరియంటల్ ఎయిడెడ్ స్కూల్‌లో 12 మందికి గాను 4 పాసయ్యారు. ఎస్వీబీవీడీ పార్వతీపురం ఎయిడెడ్ హైస్కూల్లో 16మందికి గాను 10 మంది పాస్ కాగా పాఠశాలలో అత్యధిక మార్కులు 562, ఉప్పరపల్లెలోని ఎస్‌బీవీడీ ఎయిడెడ్ హైస్కూల్‌లో 25 మందికి గాను ఆరుగురు పాసయ్యారు.

మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు

రామాపురం : పదవ తరగతి పరీక్షల ఫలితాలలో మండలంలోని శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. బుధవారం విడుదల చేసిన ఫలితాలలో ప్రథమ స్థానంలో ఎం .కౌశిక్ కుమార్‌రెడ్డి 591, ఎస్.ముస్కాన్ 557 మార్కులు సాధించారు. ఆదర్శ పాఠశాల నుంచి వెంకటేశ్వరి 550, నాగేంద్ర 537 మార్కులు, ఏపీఎస్ గురుకుల పాఠశాలలో తరుణ్‌కుమార్ 516 మార్కులు, ఎం.జయనంద 467 మార్కులు, శ్రీమన్నారాయణ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ప్రవినయరెడ్డి 533 మార్కులు, ధీరజ్ 527 మార్కులు, కస్తూర్బా బాలికల గురుకల పాఠశాలలో కె.ఆశ 549 మార్కులు, ధన శ్రీ 495 మార్కులు, నీలకంఠ్రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచికె.వెంకటమహేశ్వరి 514 మార్కులు, వసుంధర 506 మార్కులను సాధించారు.

మోడల్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

పుల్లంపేట : బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో పుల్లంపేటలోని శ్రీ ప్రత్యూష హైస్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కాసల భాను ప్రసాద్ తెలియజేశారు. తమ్మిరెడ్డి జ్యోతి 566, వి.నిఖిత 557, బి.కరిష్మా 549, కె.జ్ఞాన లహరి 548 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. తమ పాఠశాలలో 97 శాతం ఉత్తీర్ణత సాధించడం ఎంతో సంతోషంగా ఉందని ప్రిన్సిపల్ టివి రాజశేఖర్, హెడ్ మాస్టర్ జి.సుబ్బనరసింహులు తెలియజేశారు. టి.కమ్మపల్లికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కొండేటి అమృత 532 మార్కులతో రాణించింది.అలానే మోడల్ స్కూల్‌కు చెందిన సురక్ష 573, ఎస్.పర్వీన్ 571 మార్కులతో సత్తా చాటారు.

పెనగలూరులో 77 శాతం మంది ఉత్తీర్ణత

పెనగలూరు : పదోతరగతి పరీక్షా ఫలితాలలో మోడల్ స్కూల్ విద్యార్థినీ కె.మోక్షిత 600 మార్కులకు గాను 581 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. అలాగే చక్రంపేట సాయి వికాస్ ఉన్న పాఠశాల విద్యార్థిని బుజ్జిరెడ్డి ప్రణవి 580 మార్కులు సాధించింది. మండలంలో రాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో 77 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ గిరి వరదయ్య తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు

చిట్వేలి : పదో తరగతి ఫలితాల్లో శ్రీ సాయివికాస్ పాఠశాల విద్యార్థిని యు.జోషిత 593 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పాఠశాలలో 14 మంది 576 నుంచి 593 మార్కులు సాధించారు. వీరిలో పది మంది బాలికలు, నలుగురు బాలురు ఉన్నారు. అలాగే అక్షర హైస్కూల్ విద్యార్థిని ఆర్.హారిక 592, శ్రీ పద్మావతి హైస్కూల్ విద్యార్థి సి.రిషికేశ్ వర్మ 590 మార్కులు, ఎస్‌వీ హైస్కూల్ నాగవరం విద్యార్థిని మోక్షిత 590 మార్కులు సాధించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.లక్ష్మీ త్రివేణి 579 మార్కులు సాధించింది. 17 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా సాధించడం జరిగిందని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు, ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం వెలువడిన పరీక్షా ఫలితాలలో ప్రతిభ కనబరిచారు. సి.గీతిక 587, పద్మశ్రీ 568, వర్షిత 563 మార్కులు సాధించారు. పలువురు విద్యార్థినులను అభినందించారు.

మండల టాపర్‌గా జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని

ఓబులవారిపల్లె : పదో తరగతి పరీక్షల్లో మండల విద్యార్థులు ప్రతిభను చాటారు. 89 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి రెడ్డయ్య తెలిపారు. మండల వ్యాప్తంగా ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 612 మంది పరీక్షలు రాయగా 545 మంది ఉత్తీర్ణత సాధించారు. 67 మంది విద్యార్థులు పరీక్షలు తప్పారు. మండలంలోని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ముక్కవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రమిత 589 మార్కులు, మంగంపేట ఏపీఎండీసీ పాఠశాలకు చెందిన డి.చైతన్య రెడ్డి 587, ముక్కావారిపల్లి గురుకుల పాఠశాలకు చెందిన వై.గురుసాయినాథ్ 584 మార్కులు సాధించి మూడో స్థానంలో నిలిచాడు.

మెరిసిన మేఘన

వీరబల్లి : పదోతరగతి పరీక్షా ఫలితాలలో వీరబల్లి మండలం పెద్దవీడు రెడ్డివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆర్.మేఘన 595 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచింది. మండలంలో మొత్తం 366 మంది పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయగా అందులో 316 మంది పాసయ్యారు.

సుండుపల్లె : మండల పరిధిలో పదవ తరగతి ఫలితాలలో రాయవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ అఫియా 588 మార్కులతో మండలంలో ప్రథమ స్థానంలో నిలిచిందని మండల విద్యాశాఖ అధికారులు వెంకటేష్‌నాయక్, రవీంద్ర నాయక్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ద్వితీయ స్థానంలో తిమ్మసముద్రం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి రామజగదీష్, పింఛా జెడ్పీ హెచ్ఎస్ నయోమి, హీలినలు 581/600 మార్కులతో నిలిచారన్నారు. రాయవరం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని షేక్ వఫా 579 మార్కులతో తృతీయ స్థానం సాధించిందన్నారు.

'ఆదర్శ'ంగా నిలిచిన విద్యార్థులు

నందలూరు... సంబేపల్లె : పది పరీక్ష ఫలితాలలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్. జాఫర్ (584) మార్కులతో మండలంలో ప్రథమ స్థానాన్ని సాధించగా, మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలకు చెందిన రుక్సాన (577) ద్వితీయ స్థానం , టి.సుహాన (554), ఎస్.మదీన(554)లు తృతీయ స్థానంలో నిలిచారు.

పెన్నా విద్యార్థికి 592 మార్కులు

ఒంటిమిట్ట : 2024 – 25 విద్యా సంవత్సరానికి గాను పదోతరగతి పరీక్షా ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఒంటిమిట్ట మండలంలో 322 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 177 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ వెంకట సుబ్బయ్య తెలిపారు. ఒంటిమిట్ట టి.ఐశ్వర్య 566, కొత్తమాధవరం ఎల్.సుప్రీత్ రెడ్డి 561, రాచపల్లి పీఎం యాసిన్ 533, చింతరాజుపల్లి కె.గౌతమ్ 520, మంటపంపల్లి ఎన్.రెడ్డయ్య 467 మార్కులు సాధించారు. ఇక ప్రైవేటు పాఠశాల విద్యార్థులు మంటపంపల్లిలోని పెన్నా ఇంగ్లిషు మీడియం హైస్కూల్ నుండి సి.అలేఖ్య 592, ఒంటిమిట్టలోని శ్రీ సాయి భారతి హైస్కూల్ నుంచి కె.రెడ్డి విహారిక, కొత్తమాధవరంలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ పాఠశాల విద్యార్థి బి.రవి కిరణ్ 517 మార్కులు సాధించారు.

పాటూరు విద్యార్థుల ప్రతిభ

నందలూరు : పదో తరగతి ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి సత్తా చాటారు. పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠసాలలో పదో తరగతి చదువుతున్న తురక మణిదీప్ 589 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. అదే పాఠశాలకు చెందిన షణ్ముక శ్రీనివాస్ 578 మార్కులతో రాణించాడు. మహాత్మ జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగుతల సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థినులు కె.వెంకట శైలజ 579, పి.కాశీ విశాలాక్షి 577, బి.ప్రణవి 574 మార్కులు సాధించారు. 74 మంది పరీక్షలకు హాజరుకాగా 71 మంది ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినులకు పాటూరు హెచ్‌ఎం మాధవీలత, ప్రిన్సిపల్ నాగేశ్వరిలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓ నాగయ్య మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 565 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 422 మంది విద్యార్థులు పాసై 74.69 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

లక్కిరెడ్డిపల్లి : పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఎంఈఓ-1 చక్రేనాయక్, ఎంఈఓ-2 వెంకట సుబ్బయ్య ఎంఆర్సీ కార్యాలయంలో సిబ్బందితో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వభారతి హైస్కూల్ విద్యార్థినీ ఎస్.అర్షియ 583, దేవలంపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి కిషోర్ బాబు 579, జాంద్రపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి తనీష్ కుమార్ 575 మార్కులు సాధించారన్నారు. మండల వ్యాప్తంగా 373 మంది పరీక్షలు రాయగా వారిలో 233 మంది పాస్ అవ్వగా ఉత్తీర్ణతా శాతం 62.5గా నమోదైనట్లు పేర్కొన్నారు.

మండల టాపర్‌గా జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని

చిన్నమండెం : పదో తరగతి పరీక్షా ఫలితాలలో మండల టాపర్‌గా చిన్నమండెం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎల్.అఫిఫా 574 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఎంఈఓ శివానాయక్ తెలిపారు. అదే విధంగా ద్వితీయ స్థానంలో కేజీబీవీ పాఠశాల విద్యార్థిని బి.యశ్విత (571) నిలవగా, ఏపీ మోడల్ స్కూల్‌కు చెందిన పి.సంజయ్ 570/600 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా మొత్తం 341 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా వారిలో 263 మంది ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ తెలిపారు.

జిల్లా 3వ ర్యాంకు సాధించిన రెడ్డి రాహిత్య



రాజంపేట టౌన్ : 10వ తరగతి పరీక్ష ఫలితాలలో రాజంపేట పట్టణంలోని రాజు హైస్కూల్‌కు చెందిన ఇండ్లూరి రాహిత్య విశేష ప్రతిభతో సత్తా చాటి జిల్లాలో 3వ ర్యాంకు సాధించింది. రెడ్డి రాహిత్యకు 596/600 మార్కులు సాధించింది. స్థానిక రాజు హైస్కూల్‌లో బుధవారం విద్యార్థుల అభినందన సభ ఏర్పాటు చేశారు. రాహిత్యతో పాటు 595/600 మార్కులు సాధించిన టి.నాగకార్తిక్, జి.నిహారికల శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. జిల్లా స్థాయిలో 3వ ర్యాంకు సాధించటం పట్ల తల్లిదండ్రులు ఇండ్లూరి చిన్న వెంకటరెడ్డి, సునీత దంపతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఈఓ గుంటిమడుగు రఘురామరాజు, ప్రిన్సిపల్ వి.మోహన్‌రెడ్డి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.


షేక్.జాఫర్, (584)


ఎస్. రుక్సాన (577)


షేక్.అఫియా


ఆర్.మేఘన 595


కె.శ్రమిత 589


డి. చైతన్య రెడ్డి 587


వై.గురు సాయినాథ్ (584)


సీ గీతిక 587


ఎం.కౌశిక్ కుమార్‌రెడ్డి 591


వెంకటేశ్వరి 550


అమీన్‌బాషా (585)


అతికారి పల్లవి (594)


తమ్మిరెడ్డి జ్యోతి 566


వి.నిఖిత 557


బి.కరిష్మా 548


పర్వీన్ 571


సురక్ష 573


కె.మోక్షిత (581)


జోషిత 593


పి.లక్ష్మీ త్రివేణి 579


టి.ఐశ్వర్య 566


ఎల్.సుప్రీత్ రెడ్డి 561


తురక మణిదీప్ 589


షణ్ముక శ్రీనివాస్ 578


వెంకట శైలజ 579


కాశీ విశాలాక్షి 577


ఎల్.అఫిఫా 574


బి.యశ్విత 571


సంజయ్ 570


అప్ప అలీఫ్ 578


సుహానా ఖానం 577


వాగ్దేవి 566

పహల్గావ్ ఉగ్రదాడి హేయమైన చర్య

రాయచోటి అర్బన్ : జమ్మూకశ్మీర్‌లోని పహల్గావ్‌లో జరిగిన ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య అని అన్నమయ్యజిల్లా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజుల భాస్కర్ అన్నారు. పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చిచంపడం అమానుష చర్య అన్నారు. సామాన్యులు, మిలిటరీ అధికారులు, సైన్యాన్ని, పర్యాటకులను ఇలా ఎంతమందిని ఉగ్రవాదులు పొట్టనపెట్టుకుంటారంటూ ఆయన మండిపడ్డారు. అమాయక ప్రజలు, పర్యాటకులపై దాడిచేసి చంపడమనేది క్షమించరాని నేరం అన్నారు. మరోమారు దేశంలో ఎక్కడా ఉగ్రవాద దాడులు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆయన కోరారు.

ఉగ్రదాడిని ప్రజలు తీవ్రంగా పరిగణిస్తున్నారు

పహల్గావ్‌లో పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు జరిపిన దాడిని దేశ ప్రజలు తీవ్రంగా పరిగణిస్తున్నారని సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు అన్నారు. పహల్గావ్ దాడిని తమ పార్టీ కూడా తీవ్రస్థాయిలో ఖండిస్తోందన్నారు. తీవ్రవాదులను అణచివేయడానికి, ఏరివేయడానికి కేంద్రంతో పాటు జమ్మూకశ్మీర్ రాష్ట్రప్రభుత్వాలు తీసుకునే కఠినమైన చర్యలకు ప్రజలు పూర్తిస్థాయిలో అండదండలు అందిస్తారంటూ తెలిపారు.

ఒంటిమిట్ట : జమ్మూ కశ్మీర్‌లో పహల్గామ్‌లో బుధవారం జరిగిన దారుణ ఘటనపై దేశమంతా తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది. అమాయక యాత్రికులపై తీవ్రవాదులు జరిపిన కాల్పుల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడం చింతన కల్గించింది. ఈ దుశ్చర్యను ఖండిస్తూ కడప జిల్లా ఒంటిమిట్టలో బుధవారం సాయంత్రం హిందూ పరివార సంస్థల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

ఉగ్రవాదులను ఉరి తీయాలి

రాజంపేట టౌన్ : కశ్మీర్‌లోని పహల్గామ్‌లో 30 మందిని పొట్టనపెట్టుకున్న ఉగ్రవాదులను ఉరితీయాలని వీహెచ్‌పీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. పహల్గామ్ మృతుల ఆత్మశాంతికి బుధవారం రాత్రి పలు సంఘాలు, వివిధ పార్టీల నాయకులు పట్టణంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఆర్అండ్‌బీ బంగ్లా నుంచి మెయిన్ రోడ్డు మీదుగా పాత బస్టాండు వరకు ర్యాలీ సాగింది. అనంతరం వారు మాట్లాడారు. దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. కశ్మీర్‌లో జరిగిన సంఘటన పునరావృతం కాకుండా కేంద్రం చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

రాయచోటి అర్బన్ : జమ్మూకశ్మీర్ రాష్ట్రంలోని పహల్గావ్ ఉగ్రవాద దాడికారకులను కఠినంగా శిక్షించాలని రాయచోటి బీజేపీ సీనియర్ నాయకుడు శివ గంగిరెడ్డి అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిని నిరసిస్తూ మంగళవారం సాయంత్రం బీజేపీ శ్రేణులు పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నుంచి బస్టాండు మీదుగా నేతాజీ సర్కిల్ వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారత్‌మాతాకు జై, ఉగ్రదాడిని అందరూ ఖండించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆనందగజపతిరాజు, రాస్ సుబ్బయ్య, రోటేరియన్ డాక్టర్ రెడ్డెన్న, లయన్ హరినాథరెడ్డి బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగులపై దాడులు సహించబోం

గాలివీడు : విధి నిర్వహణలో వున్న ఉద్యోగులపై దాడులు సహించబోమని ఆర్డీఓ శ్రీనువాసులు పేర్కొన్నారు. పందికుంట వీఆర్‌ఓ జయన్నపై దాడికి నిరసనగా మంగళవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట సిబ్బంది నల్ల రిబ్బన్ల ధరించి నిరసన కార్యక్రమం చేపట్టగా వారికి ఆర్డీఓ సంఘీభావం ప్రకటించారు. అనంతరం దాడి జరిగిన తీరు, దాడికి గల కారణాలను ఆయన బాధిత వీఆర్‌ఓ జయన్నను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న వీఆర్‌ఓపై దాడికి తెగబడ్డ వెటర్నరీ అసిస్టెంట్ హేమసుందర్ రెడ్డి, అతని తండ్రి రామచంద్రారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న తహసీల్దార్ భాగ్యలత, ఎస్ రామకృష్ణను ఆదేశించారు. ఇకపై ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ఉద్యోగుల మనోధైర్యం కోల్పోకుండా విధి నిర్వహణలో ముందుకు సాగాలని భరోసా కల్పించారు.

భక్తి శ్రద్ధలతో ఆలయ నిర్మాణానికి భూమిపూజ



రాజంపేట రూరల్: భూమి పూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఆకేపాటి

రాజంపేట రూరల్ : వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి, అమరజ్యోతి దంపతులు వధూవరులకు ఉచితంగా వివాహం జరిపించి ఆశీర్వదించారు. మండల పరిధిలోని ఆకేపాటి ఎస్టేట్‌లోని దేవాలయముల సముదాయంలో బుధవారం ఒంటిమిట్ట మండలంలోని పెన్నపేరూరు గ్రామానికి చెందిన లక్ష్మీనరసయ్య, వెంకటమ్మల కుమారుడు నరసింహకు నెల్లూరు జిల్లా సంగంకు చెందిన మల్లికార్జున, కుమారిల కుమార్తె కావ్యకు దగ్గరుండి ఎమ్మెల్యే ఆకేపాటి వివాహం జరిపించారు. ముందుగా నూతన వధూవరులకు చీరె, సారె, నూతన వస్త్రాలు, తాళిబొట్టు అందజేశారు. అనంతరం వారికి వివాహం జరిపించి ఆశీర్వదించారు. అదే విధంగా వివాహానికి విచ్చేసిన బంధువులకు ఎమ్మెల్యే ఆకేపాటి స్వయంగా అన్నప్రసాదం అందజేశారు.

భూమి పూజ

పట్టణం శివారులోని మన్నూరు గ్రామంలో ఏను గుంట శ్రీగోదా మహాలక్ష్మి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి కమిటీ నిర్వాహకులు భూమిపూజ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్‌తో కలిసి ఎమ్మెల్యే ఆకేపాటి ముందుగా భూమికి పూజ చేశారు. అదే విధంగా శంకుస్థాపన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకలలో వైఎస్సార్‌సీపీ నాయకులు, దేవాలయ కమిటీ నిర్వాహకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలానే మండల పరిధిలోని శేషమాంబపురం పంచాయతీలోని కుమ్మరపల్లిలో ఆలయ ధ్వజ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేడుకలలో ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయంలో ఆకేపాటి ప్రత్యేక పూజలు

సిద్దవటం : మండలంలోని భాకరాపేట గ్రామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీ భవాని శంకర్ ఆలయంలో బుధవారం వైఎస్ఆర్‌సీపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పూజలు చేశారు. ఈ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా వేదపండితుడు మధుసూదన్‌శర్మ ఆధ్వర్యంలో వేద పండితులు సురేష్ బాబు, వివేకనంద, సంజీవ్, పవన్‌కుమార్, వినోద్‌కుమార్‌లు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ భవాని శంకర్ స్వామి మూల విరాట్‌ను రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం వారిని ఆలయ వేద పండితులు శాలువాలు కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, వైఎస్ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత విద్యా ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఒంటిమిట్ట : విద్యాహక్కు చట్టం మేరకు 2025 – 26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో నిరుపేద విద్యార్థులు ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఒంటిమిట్ట మండల విద్యాశాఖాధికారి జి.వెంకట సుబ్బయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించారన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఉచిత విద్యను అందించడానికి అన్ని ప్రైవేటు పాఠశాలలు ఈనెల 19వ తేదీ నుంచి 26వ తేదీ వరకు తమ వివరాలు విద్యాశాఖ వెబ్‌సైట్ సీఎస్‌ఈ.ఏపీ.జీఓవీ.ఇన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల డేటా ఆధారంగా వచ్చే నెల 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు విద్యార్థుల ప్రవేశాలకు అర్హతల ఆధారంగా లాటరీ ద్వారా మొదటి విడత సీట్లు కేటాయిస్తామన్నారు. వివరాలను 21వ తేదీ నుంచి 24వ తేదీ మధ్య ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

బడిఈడు పిల్లలంతా బడిలో ఉండాలి



ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే సౌకర్యాల గురించి తెలియచేస్తున్న ఎంఈఓ

రాజంపేట టౌన్ : 2024 – 2025కు సంబంధించిన విద్యా సంవత్సరం ముగిసింది. ఈ నేపథ్యంలో విద్యాశాఖ అధికారులు 2025 – 2026కు సంబంధించిన విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు గత కొన్ని రోజులుగా ఇంటింటా ప్రచారానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా మండల విద్యాశాఖాధికారి కొండూరు రఘునాథరాజు బుధవారం మండలంలోని ఎన్‌టీఆర్ కాలనీలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోపు పూర్తి చేయాల్సిన చర్యలపై దృష్టి సారించారు. ఇప్పటికే బడిఈడు పిల్లల గుర్తింపు ప్రక్రియను సాగిస్తున్నారు. బడిఈడు పిల్లలంతా కచ్చితంగా బడిలో ఉండాలనే సంకల్పంతో ఆయా ప్రాంతాల్లోని పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించే సౌకర్యాలు, బోధనల గురించి తెలియచేసి బడిఈడు పిల్లలందరికి పాఠశాలల్లో ప్రవేశాలు సైతం కల్పిస్తున్నారు.

బస్సుల ఫిట్‌నెస్ తప్పనిసరి

ఈ ఏడాది జూన్ 12వ తేదీ నుంచి ప్రారంభం పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఈలోపు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తమ బస్సులను నిబంధనలకు అనుగుణంగా సిద్ధం చేసుకోవాలని విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. రవాణా శాఖ అధికారుల నుంచి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ పొందాలన్న ఆదేశాలు జారీ అయ్యాయి.